నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 28 ఏప్రిల్ 2025 4





## భానుడి ప్రతాపానికి

# జనం విలవిల..!





- జిల్లాలో 44 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత
- జాగ్రత్తలు పాటించకుండా బయట తిరిగితే వడదెబ్బ తగలడం ఖాయం

2లో

- బిపి షుగర్ వ్యాధిగ్రస్థులు అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

బానుడి ప్రతాపానికి జనం విలవిల లాడుతున్నారు. జిల్లాలో రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఏప్రిల్ నెల చివరి వారం కావడంతో ఎండలు దంచి కొడుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకు చేరినట్టు అధికారులు వెళ్లడించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## దేశంలోనే మొట్టమొదటిసారిగా

# రైతులకు ఉచిత న్యాయ సహాయం

- పక్కాగా రికార్డుల నిర్వహణ
- పారదర్శకంగా భూముల వివరాలు
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిర్దిష్ట గడువు లోపు రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి నూతన చట్టం ప్రవేశపెట్టిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆదివారం నిజామాబాద్ నార్త్, సౌత్ మండలాల పరిధిలోని రైతులకు అర్సపల్లిలోని గ్రామ చావిడిలో ఏర్పాటు చేసిన సదస్సులో భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ లు 4, 5 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు. భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు (మిగతా 2లో)



## కాంగ్రెస్ ప్రభుత్వానికి

# కమిషన్లపైన ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

- వడ్ల కొనుగోలులో విఫలం అయినా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామా చేయాలి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన పంటను పరిశీలించడానికి, రైతులను పరామర్శించడానికి శ్రద్ధనంద్ గంజ్‌లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం అని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలం అయిందన్నారు. గత పదిహేను రోజుల నుండి తెలంగాణాలో అకాల వర్షాలకు రైతులు తమ పండించిన పంట నష్టపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని మండి పడ్డారు. రైతన్నలు పండించిన వరి పంట అమ్ముకోవడానికి నానా



తంటాలు పడుతున్నారని అన్నారు, కొనుగోలు కేంద్రాలలో బస్తాల కోరత, హమాలీ కోరత, ట్రాన్స్ పోర్ట్ కీ లారీల కోరత కారణంగా రైతన్నలు మండుటెండలో రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఉందన్నారు. ఇందూర్ జిల్లాలో ఇప్పటి వరకు 40% కూడా వడ్ల కొనుగోలు జరగలేదని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వానికి కమీషన్ల పైన ఉన్న శ్రద్ద రైతుల పైన లేదని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ అంత బోగస్ అన్నారు. రైతు పండించిన పది రకాల పంటలకు బోనస్ ఇస్తానని కేవలం సన్న వడ్లకే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ (మిగతా 2లో)

# బానుడి ప్రతాపానికి జనం విలవిల....!

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తగు జాగ్రత్తలు పాటించకుండా ఎండలో బయట తిరిగితే వడ దెబ్బ తగిలే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, బిపి, షుగర్ వ్యాధిగ్రస్థులు ఎక్కువగా వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున వారు ఇంటి నుండి బయటకు అత్యవసర పరిస్థితుల్లోనే వెళ్లాలని వైద్య నిపుణులు అంటున్నారు. వడదెబ్బ తగిలిన రోగులకు వెంటనే చికిత్స అందకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుందని పేర్కొంటున్నారు.



**వడదెబ్బ తగలడానికి గల కారణాలు**

ఎక్కువగా ఎండలో ఉంటూ పనులు చేసేవారు వడదెబ్బ బారిన పడుతుంటారు. ఇండ్లలో ఉన్నప్పటికీ తగిన మోతాదులో నీరు తీసుకోని వారు కూడా ఎండ తీవ్రతకు తట్టుకోలేక అస్వస్థతకు గురవుతుంటారు. బంధువుల ఇండ్లలో శుభకార్యాలకు వివిధ పనుల్లో తిరిగేవారు ఎక్కువగా వడదెబ్బ బారిన పడుతుంటారు. ఇంకా ఉపాధి హామీ పనులను వెళ్లే కూలీలు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఇటుక బట్టిలలో పని చేసే వలస కూలీలు, రోడ్లపై వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు తప్పనిసరిగా ఎండలోనే పని చేయవలసి ఉంటుంది. వీరు తగిన మోతాదులో నీరు తీసుకోకపోతే ప్రాణాలకే ప్రమాదం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**వడదెబ్బ లక్షణాలు**

వడదెబ్బ తగిలిన వారిలో ముఖ్యంగా తలనొప్పి, కాళ్లు చేతులు లాగడం, చెమట ఎక్కువగా పట్టడం, కళ్ళు తిరగడం, వాంతులు, విరేచనాలు, అపస్మారక స్థితికి చేరుకోవడం, శరీర ఉష్ణోగ్రత పెరిగిపోవడం, మూత్రం రంగు మారడం, లేదా రాకపోవడం వంటివి ప్రధాన లక్షణాలు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే బాధితులను వైద్యుల వద్దకు తీసుకువెళ్లాలి, వారి సూచన మేరకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించాలి.

**వడదెబ్బ తగలకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు పాటించాలి**

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వీలైనంతవరకు ఇండ్ల నుండి బయటకు అత్యవసర పరిస్థితులు ఉంటేనే వెళ్లాలి. తెల్లవారుజామున లేదా సాయంత్రం 6 తర్వాత బయటకు వెళ్లి పనులు చేసుకునే విధంగా షెడ్యూల్ రూపొందించుకోవాలి. నీరు తగినంత తీసుకోవాలి. ప్రభుత్వం సప్లయ్ చేసే ఓఆర్ఎస్ ప్యాకెట్లు వెంట పెట్టుకోవాలి. ఎక్కువగా పళ్ళ రసాలు, జ్యూసులు తీసుకోవాలి. ఎండలో బయటకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే తలకు ఎండ నేరుగా తగలకుండా టోపీ లేదా రుమాలు వంటివి ధరించాలి. కాటన్ దుస్తులను ఎక్కువగా వినియోగించాలి. మధ్య మధ్యలో తరచుగా కాళు,, చేతులు, మొఖం కడుక్కొని కొద్దిసేపు సేద తీరిన తర్వాతనే నీరు తాగాలి. వ్యాయామం తెల్లవారి ఎండ తెరువక ముందే ముగించాలి.

# దేశంలోనే మొట్టమొదటిసారిగా రైతులకు ఉచిత న్యాయ సహాయం

(మొదటి పేజి తరువాయి)

వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో దీనిని అమలు చేసి, క్షేత్రస్థాయిలో గమనించిన వివిధ అంశాలను బట్టి ప్రభుత్వం భుభారతి చట్టంలో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనుందని వివరించారు. అనంతరం మే, జూన్ మాసాలలో అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేసి, భూ సమస్యలపై రైతుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతులు భూ భారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పిదాలు చోటుచేసుకున్నాయని, తమకు సరైన న్యాయం జరగలేదని భావిస్తే, సంబంధిత రైతులు అప్పీలు చేసుకునే అవకాశం కల్పించారని, ఈ మేరకు ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను ప్రవేశ పెట్టిందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో చేసుకున్న దరఖాస్తులకు సంబంధించి రైతు సంతృప్తి చెందకపోతే 60 రోజుల్లోపు ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. అక్కడ కూడా తగు న్యాయం జరగలేదని భావిస్తే 30 రోజుల్లోపు కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ఈ మేరకు రెవెన్యూ కోర్టులను ప్రభుత్వం ఈ నూతన చట్టం కింద పునరుద్ధరిస్తూ, వాటి ద్వారా నిర్ణీత కాల వ్యవధిలో భూ సమస్యల పరిష్కారానికి గడువును నిర్దేశించిందని సూచించారు. ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో రెవెన్యూ కోర్టులు వెలువరించే ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చని, సీసీఎల్ఏ కు రివిజన్ అధికారాలు సైతం కల్పించారని తెలిపారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు దేశంలోనే తొలిసారిగా ఉచిత న్యాయ సహాయం అందించేలా ఈ కొత్త చట్టం ద్వారా అవకాశం కల్పించారని అన్నారు. జిల్లా స్థాయిలో నియమించబడే న్యాయ సహాయ బృందం అప్పీలు చేసుకున్న పేద, చిన్న, సన్నకారు రైతులకు న్యాయ సలహాలు అందిస్తారని, అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని, ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. ఆధార్ తరహాలోనే భూకమతాల వారీగా భూదార్ సంఖ్య కేటాయిస్తారని, దీనివల్ల భూ వివాదాలకు ఆస్కారం ఉండదని, ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అంతేకాకుండా భూముల హద్దులతో కూడిన (మ్యాప్) పటం పట్టా పాస్ బుక్కులలో జత పరుస్తారని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర రూపంలో తెచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సుల్లో ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, నాగార్జున, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య- బిక్కనూర్**



బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ నాయకులు పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ బిఆర్ఎస్ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ అనంతరం రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించిందని, 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత టిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని, పార్టీని విస్తరించే క్రమంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దాయారీ సాయి రెడ్డి, సొసైటీ చైర్మన్ లు భూమిరెడ్డి, వెంకట్ రెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందె మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు తునికి వేణు, పోతిరెడ్డి, మధు మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మండలంలోని ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వరంగల్లో నిర్వహించిన పార్టీ రజితోత్సవ సమావేశానికి ప్రత్యేక వాహనాలలో పెద్ద సంఖ్యలో నాయకులు తరలి వెళ్లారు

## ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని అచ్చంపేట్ తెలంగాణ మోడల్ స్కూల్ లో 2025 విద్యా సంవత్సరంలో సీట్ల భర్తీకి గాను ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆరవ తరగతిలో 100 సీట్ల భర్తీకి నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 148 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో నుండి 127 మంది విద్యార్థులు హాజరుకాగా 21 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఏడవ తరగతిలో ప్రవేశానికి 47 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 40 మంది విద్యార్థులు హాజరవ్వగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. 8వ తరగతిలో ప్రవేశానికి 32 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా అందులో నుండి 25 మంది విద్యార్థులు హాజరవ్వగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. 9వ తరగతిలో ప్రవేశానికి 23 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 17 మంది విద్యార్థులు హాజరవ్వగా ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. పదవ తరగతిలో ప్రవేశానికి ఐదుగురు విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా ఐదుగురు విద్యార్థులు హాజరయ్యారు. ఏడు నుండి పదవ తరగతి వరకు ప్రస్తుతానికి ఎలాంటి ఖాళీలు లేవని వచ్చే విద్యా సంవత్సరం ఎవరైనా విద్యార్థులు పాఠశాల వదిలి వెళితే వారి స్థానంలో ప్రవేశ పరీక్షలో మంచి మార్కులు సాధించిన విద్యార్థుల మెరిట్ లిస్టు ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కమిషన్లపైన ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదు

(మొదటి పేజి తరువాయి)

వడ్ల కొనుగోలులో విఫలం అయినా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామా చేయాలి ప్రభుత్వం ఇప్పటికైనా రైతులు నష్టపోకుండా వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎటువంటి తరుగులు తీయకుండా, బస్తాల కోరత, హమాలీ కోరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.రైస్ మిల్లర్ల సమస్య, కొనుగోను కేంద్రాలలో ఉన్న పలు సమస్యలపై జాయిట్ కలెక్టర్ తో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడి త్వరతగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక భరోసాగా ఫసల్ భీమా యోజన అమలు చేస్తుంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు తక్షణమే ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో AMC గంజ్ ఇంచార్జ్ శకుంతల, బిజెపి జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతిని విజయవంతం చేయాలి

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలో ఈనెల 30వ తేదీన నిర్వహించనున్న మహనీయుల జయం తిని విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర నాయకుడు పరిమి కోటేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని తాలూకా రైస్ మిల్ అసోసియేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏప్రిల్ నెలలో మహనీయులు పుట్టినరోజులు ఉన్నందున 30వ తేదీన భారీ సంఖ్యలో మహనీయుల జయంతులను నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం ఉమ్మడి రాష్ట్రాల్లోనే బోధనలో జరపడం విశేషమని ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో ప్రజలు పాల్గొంటారని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.బోధన్ పట్టణంలోని రాఘవులు రైస్ మిల్ ప్రాంతం నుండి ర్యాలీ నిర్వహిస్తున్నామని అంబేద్కర్ చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుండి వేకువజాము 6 గంటల వరకు ఈ కార్యక్రమము నిర్వహిస్తామని కార్యక్రమంలో మహారాష్ట్ర బృందం ఆమ్నే.. సామ్నే కార్యక్రమము ఉంటుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు నీరడి ఈశ్వర్, నీరడి కుమార్. కొంద్ర వెంకటి. సింగడి పాండు, సూర్యకాంత్. దేవేందర్, కారం స్వామి, రాహుల్, సురేందర్, తదితరులు ఉన్నారు.

## ప్రధానమంత్రి మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని విక్షిస్తున్న ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



వర్ని చౌరస్తా 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ స్వగృహంలో బిజెపి ఖిల్లా మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రధానమంత్రి మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ విక్షించడం జరిగింది.ఈ సందర్భంగా భారతదేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన సందేశాన్ని వివరిస్తూ 370 ఆర్టికల్ రద్దు తరువాత కాశ్మీర్ లో శాంతి భద్రత, విద్య వ్యవస్థ బలోపేతం,ప్రజాస్వామ్యం పటిష్టం, పర్యాటక రంగ అభివృద్ధి చూసి శత్రువులు జిర్ణించుకోలేక మరోసారి ద్వాంసం చేయాలనీ చూస్తున్నారని అన్నారు.పహల్ గామ్ లో హిందువుల పై జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతి భారతీయుని రక్తం మరుగుతుందని ఉగ్ర దాడికి తప్పక జవాబు ఇచ్చి తిరుతాం అన్నారు ప్రపంచ దేశాలు అన్ని భారత్ వైపు ఉన్నాయని అన్నారు.ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేసే చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తుందని ఇస్రో చంద్రయాన్ 2 విఫలం తరువాత కేంద్ర ప్రభుత్వం సహాయాసహకారంతో చంద్రయాన్ 3 విజయం ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేలా చేసింది అన్నారు.దేశంలో మారు మూల గ్రామాలలో ఉన్న చేతి వృత్తుల కళ రంగాలను కేంద్రం ప్రోత్సాహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని తాగుబోతులను చేసిన బి ఆర్ఎస్ పార్టీ

## - ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మిగులు బడ్జెట్ కాగల తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత టిఆర్ఎస్ నాయకులు చంద్ర శేఖర రావు కు దక్కుతుందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల రోడ్డు భవనాల శాఖ అతిథిగృహంలో ఆదివారం సాయంత్రం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో రకాల ఆదాయం మార్గాలు గల పచ్చడి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చి ప్రజలను తాగుబోతులుగా చేసిన కేసీఆర్ ప్రజలు ఆయన పద్ధతి నచ్చక అసెంబ్లీ ఎన్నికలలో ఫామ్ హౌస్కే పరిమితం చేసి బుద్ధి చెప్పినా అహంకారం ఇంకా తగ్గలేదని ఆయన అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికైన కెసిఆర్ ఏనాడు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని కెసిఆర్ ఎలా ప్రజల మనిషి అవుతాడని ఇటువంటి నాయకులకు తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని ఆయన అన్నారు.అసెంబ్లీలో అడుగుపెట్టని కేసీఆర్ ఫామోజులో మద్యం మత్తులో తిరుగుతున్న ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఎంపీ ఎన్నికలలో ఒక్క సీటు కూడా గెలవని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థులనే నిలబెట్టకపోవడం పార్టీకి పరిస్థితి ఏమిటో ప్రజలకు అర్థమైపోయింది అని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎట్లా ఓడిపోతామని అభ్యర్థులను నిలపలేదని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ సభల పేరిట వేల కోట్లు అక్రమ డబ్బులు ఖర్చు చేస్తుందని ఉండడానికి ఇల్లు లేని వాడు టిఆర్ఎస్ హయాంలో ఫామోజులు నిర్మించుకొని రోజు మధ్యాహ్నం తాగుతూ సమయాన్ని అంతా వృధాగా గడిపిన వారు రాజకీయాల్లో గెల వా లేకపోయారని తెలంగాణ ప్రజలనో వంచించిన కేసీఆర్ మళ్లీ ఫామ్ హౌస్ కు పరిమితం కావడానికి సిద్ధంగా ఉండబోతున్నారని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట లక్ష కోట్ల దుర్వినియోగం చేసి కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆయన అన్నారు. 10 సంవత్సరాలలో ఒక రేషన్ కార్డు ఇవ్వని టిఆర్ఎస్ ప్రజలను తాగుబోతులను చేసి గ్రామానికి బెల్టు షాపులు ఏర్పాటు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ నాయకత్వాన్ని అర్థం చేసుకొని మెలగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

# వరంగల్ బహిరంగ సభకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు

## - జిల్లా సరిహద్దు పోచారం గ్రామం నుంచి వరంగల్ సభకు తరలివెళ్లిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే

**సూర్య, నాగిరెడ్డిపేట,**




వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన గులాబీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి ,లింగంపేట ,నాగిరెడ్డి పేట మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా గులాబి జండాలతో జిల్లా సరిహద్దు గ్రామమైన నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామానికి చేరుకున్నారు. పోచారం గ్రామంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పార్టీ జెండాని ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు ,అభిమానులు పెద్ద ఎత్తున జై తెలంగాణ... చలో వరంగల్ ...అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. గులాబీ తోరణాలతో అందంగా అలంకరించిన కార్లతో పాటు ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల ఊరేగింపుగా వాహనాల ర్యాలీ ప్రారంభమైంది. ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు తరలి వెళ్లారు. వరంగల్ సభకు నాగిరెడ్డిపేట మండలం నుంచి ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, నాయకులు మురళి గౌడ్, వంశీకృష్ణ గౌడ్, సంతోష్ గౌడ్,బాబురావు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు తరలి వెళ్లారు.

## చలో వరంగల్ రజతోత్సవ సభకు తరలి వెళ్లిన బి ఆర్ఎస్ శ్రేణులు

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లోని గ్రామాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు చలో వరంగల్ రజతోత్సవ సభకు ఆదివారం తరలి వెళ్లారు. గ్రామాల్లో నుండి ఆర్టీసీ బస్సులు, తుఫాన్లు, కార్లు, తదితర ప్రైవేటు వాహనాల్లో జై తెలంగాణ నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. రజతోత్సవ సభకు బయలుదేరే ముందు ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలను ఎగురవేశారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాశ్మీర్ లో టెర్రరిస్ట్ లు హిందువు లను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరుపడాన్ని ఖండించారు. కాల్పుల్లో చనిపోయిన వారి ఆత్మలకు భగవంతుడు శాంతి చేకూర్చాలన్నారు. మృతులకు నివాళులు అర్పించారు. పాకిస్తాన్ కు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. పాకిస్తాన్ డౌన్ డౌన్, హిందూస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలతో మార్మోగింది. బడా భీంగల్ చౌరస్తా నుండి సుదర్శన్ టాకీస్ ప్రధాన రొడ్డు మీదుగా ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లాభిషేట్టి సురేష్, మండల అధ్యక్షులు భైరయ్య, ఉపాధ్యక్షులు జీ. సుదర్శన్, సెక్రటరీ నవత శ్రీనివాస్, బాలకిషన్, పల్లికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పేట్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండల కేంద్రం లోని గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.నాటి ఉపాధ్యాయులతో జ్యోతి ప్రజ్వాలన చేసి,అమరులైన ఉపాధ్యాయులకు, విద్యార్థుల ఆత్మశాంతికి మౌనం పాటించి కార్యక్రమం ప్రారంభించారు. సుమారు 27 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ద్వారా తిరిగి ఒకే చోట కలిసి తమ విద్యార్థి దశలో పాఠశాల లో చదువుకున్న పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మన్ కి బాత్ కార్యక్రమాన్ని విక్షిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రం లోని స్థానిక దేవనపల్లి లోగల 12వ వార్డు లోని బూతు నెంబర్ 198 లో ప్రధానమంత్రి మోదీ గారి మనకి బాత్ 121వ సంచిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు రాష్ట్ర కిషన్ మోర్చ మెంబర్ తుమ్మ బాలకిషన్ మరియు తేలు స్వామి కామారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు చిన్నోళ్ల రజినీకాంత్ 198 బూతు అధ్యక్షులు పెద్దోళ్ల గోపాల్ రామకృష్ణ 10వ వార్డ్ ఇంచార్జీ కాసర్ల రవీందర్ కామారెడ్డి పట్టణ ఓబీసీ ప్రధాన కార్యదర్శి కనకుంట గోవర్ధన్ దొడ్ల స్వామి సిరికొండ ప్రభాకర్ కంటలే రజినీకాంత్ శ్రీకాంత్ కిరణ్ బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు మనకి బాత్ వీక్షించారు.

# చలో వరంగల్ రాజాతోత్సవ సభకు తరిలి వెళ్లిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

**సూర్య కమ్మర్ పల్లి**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గంలో కమ్మర్ పల్లి మండల కేంద్రంలో మరియు హాసాకొత్తూర్, బషీరాబాద్, చౌట్పల్లి, అమిర్ నగర్, నర్సాపూర్,కొనసాముందర్ ప్రతి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ప్రతి గ్రామం నుండి చలో వరంగల్ రాజాతోత్సవ సభకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బస్సులలో వరంగల్ సభకు తరాలి బయలుదేరడం జరిగింది.

## బహిరంగ సభకు బయలుదేరే ముందు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు ముజీబుద్దిన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



భారత రాష్ట్ర సమితి అవిర్భవించి 25 వసంతా లు పూర్తయిన సందర్భ ంగా ఈరోజు చలో వరంగల్ కార్యక్రమానికి బయలుదేరే ముందు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రైల్వే బ్రిడ్జి వద్ద అంబేద్కర్ విగ్రహం పక్కన భారత రాష్ట్ర సమితి జెండా ను ఆవిష్కరణ చేసిన BRS పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దీన్ అయినతోపాటు జిల్లా టిఆర్ఎస్ నాయకులు ఇతర వార్డు నాయకులు మాజీ కౌన్సిలర్ స్వప్న .ఇట్టి కార్యక్రమంలో BRS పార్టీ సీనియర్ నాయకులు గెరిగంటి లక్ష్మినారాయణ మరియు 47వ వార్డు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఓరుగల్లు సభకు బయలుదేరిన ఎల్లారెడ్డి బిఆర్ఎస్ నాయకులు


**సూర్య ఎల్లారెడ్డి**



చలో (ఓరుగల్లు సభ) వరంగల్ లోనీ ఎల్కతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభ (బారాస రజతోత్స వాన్ని పురస్కరించుకొని బారాస అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు కు ఎల్లారెడ్డి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎల్లారెడ్డి మండలం నుండి ఎల్లారెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున జనాలను తరలించారు బస్సులు తుఫాన్లలో దాదాపు 1000 మంది పార్టీ నాయకులు కార్యకర్తలు బయలుదేరారు. వీరి పర్యవేక్షణ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ గుప్త, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి , బారసా యువజన నాయకుడు బబ్లు , అరవింద్ గౌడ్ ఏర్పాట్లు చూస్తున్నారని తెలిపారు సభను విజయవంతం చేయడానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అందించారని ఈ సందర్భంగా వారు తెలిపారు

## కామారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన సామిల్ అసోసియేషన్ ప్రతినిధులు

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిని ఆదివారం కామారెడ్డి పట్టణానికి చెందిన సామిల్ అంటారు టింబర్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయను మర్యాదపూర్వకంగా కలిసి వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.